


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శనివారం 16 ఆగస్టు 2025 8 పేజీలు




## మహిళలను కోటీశ్వరులను చేయడం
# ప్రభుత్వ లక్ష్యం

- ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకం ప్రపంచంలోనే గుర్తింపు
- కాంగ్రెస్ ప్రజా పాలనలో 1.13 లక్షల కోట్లు రైతుల కోసం వ్యయం
- కామారెడ్డి లో జాతీయ జెండా ఆవిష్కరించిన వ్యవసాయ రైతు కమిషనర్ ఎం కోదండ రెడ్డి
- కన్నుల పండుగగా కామారెడ్డి పంద్రాగస్టు వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకం ప్రపంచం లోనే అత్యంత ప్రజాదారణ పొందిన పథకంగా గుర్తింపు పొందిందని కాంగ్రెస్ ప్రజాపాలనలో 1.12 లక్షల కోట్ల రూపాయలు రైతన్న కోసం ఖర్చు చేశామని రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. 79వ పంద్రాగస్టు వేడుకలను కామారెడ్డి జిల్లా కేంద్రంలో కన్నుల పండుగగా



నిర్వహించారు. దేశ, రాష్ట్ర ఆచార వ్యవహారాలను ప్రతిబింబిస్తూ విద్యార్థిని విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు (మిగతా 2లో)

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్
- ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం





విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ ఎస్. నిరంజన్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఛైర్మన్, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, (మిగతా 2లో)

## మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ..
## వారి ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**సూర్య ఎల్లారెడ్డి**

దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు త్యాగాలు చేశారని.. వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ. దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు పోరాటం చేశారని, వారి త్యాగాలకు ప్రతిరూపకంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని గుర్తుకు చేశారు. మహనీయుల స్ఫూర్తిని, ఆశయాలను కొనసాగించాలని , (మిగతా 2లో)






# తెలంగాణకు మళ్లీ చీకటి రోజులు...

- పదేళ్ల కేసీఆర్ స్వర్ణ యుగం రాబంధుల పాలు
- ప్రజాపాలన పేరుతో అవే మోసాలు,అదే గోస
- బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

కాంగ్రెస్ పాలన వచ్చి తెలంగాణకు మళ్లీ చీకటి రోజులు దాపురించాయని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా నిలిపి, (మిగతా 2లో)

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ఉత్సాహంగా పాల్గొన్న పోచారం

**సూర్య బాన్సువాడరూరల్**

బాన్సువాడలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలు దేశభక్తి ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వవ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి తన నివాసం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మరియు ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వద్ద జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.



అనంతరం ప్రజలతో కలిసి జాతీయగీతంఆలపించి, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ ,మన స్వాతంత్ర్యం లక్షలాది మంది వీరుల త్యాగాల ఫలితం. వారి కలల భారతదేశాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత. యువత విద్య, శ్రమ, సాంకేతికత ద్వారా దేశ అభివృద్ధిలో ముందంజలో నిలవాలి. ప్రతి పౌరుడు , (మిగతా 2లో)

# మహిళలను కోటీశ్వరులను చేయడం ప్రభుత్వ లక్ష్యం

*(మొదటి పేజీ తరువాయి)*

విశేషంగా ఆకట్టుకున్నాయి. సిఐ ఇ ఆర్ అప్లికేషన్ ద్వారా 2427 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి నాలుగు కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు అప్పగించామని రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మరణాల తగ్గుదలకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణను కోదండ రెడ్డి అభినందించారు. ఏడు నెలల కాలంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా 44 రోడ్డు ప్రమాద మరణాలను అరికట్టారన్నారు. రైతుల, మహిళ సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు పెద్దపీట వేస్తుందన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ల తో స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ రెడ్డి సర్కారు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ ఆమోదం చేసిందన్నారు. పంద్రాగస్టు వేడుకలలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాల్వంచ జిల్లా పరిషత్ విద్యార్థినులు చేసిన నెత్తురు మరిగించి ఎత్తురా జెండా ట్రిబుల్ ఆర్ సినిమా పాట ఆకట్టుకుంది. జంగంపల్లి జ్యోతిబా పూలే విద్యార్థినులు వందేమాతరం నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఎస్పీఆర్ విద్యార్థులు చేసిన పోరే గోదావరి నృత్యం, బాన్స్వాడ ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థినుల గిరిజన సంస్కృతి నృత్యం, భారతదేశ రాష్ట్రాల ఆచార వ్యవహారాలను కన్నులకు కట్టినట్టు చేసిన డ్యాన్సులు, పంజాబ్ బల్లే బల్లే నృత్యం ఆకట్టుకుంది. సన్న బియ్యం పంపిణీలో 13 వేల కోట్ల ఖర్చుతో 3 వేలతో మందికి ఆహార భద్రత కల్పించామన్నారు. ఆత్మగౌరానికి ప్రతీకగా 10 ఏళ్ల తర్వాత కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసామన్నారు. 20 వేల కోట్ల రూపాయలతో 25 లక్షల రైతులకు రైతు రుణమాఫీ చేపట్టి దేశంలో కొత్త చరిత్ర కాంగ్రెస్ రచించింది అన్నారు. రైతు భరోసా కు 9 వేల కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. 7 వేల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి సన్న బియ్యం కు 500 రూపాయల బోనస్ చెల్లించామన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో 1.13 లక్షల కోట్ల రూపాయలు రైతులకు ఖర్చు చేశామన్నారు. 22 వేల కోట్ల రూపాయలతో నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీలకు రిజర్వేషన్లతో బిల్లును అసెంబ్లీ ఆమోదించి ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకం ప్రపంచంలో పేరుగాంచిన స్కీముగా ప్రజల్లో గుర్తింపు పొందిందన్నారు. మహత్తరంగా తెలంగాణ రైజింగ్ బి2047 తెలంగాణను ప్రపంచ వేదికపై గర్వంగా నిలబెడుతుందన్నారు. గత యాసంగిలో జిల్లాలో 887 కోట్ల రూపాయలు 73 వేల మంది రైతుల ఖాతాలో వద్ద డబ్బులు జమ చేశామన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద 169 కోట్ల రూపాయలతో 154 యూనిట్ల ద్వారా వివిధ వ్యాపార సంస్థలను మహిళల కోసం నెలకొల్పామన్నారు. 818 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ,స్త్రీ నిధి కింద మహిళా సంఘాలకు రుణాలు అందించమన్నారు. ప్రతినెల 1.62 లక్షల మందికి చేయూత పింఛన్ల కోసం 36 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో మూసివేసిన ఐదు ప్రభుత్వ బడులను తిరిగి ప్రారంభించామన్నారు. వన మహోత్సవం కింద జిల్లాలో 24 లక్షల మొక్కలు నాటమన్నారు. భూభారతిలో జిల్లా రైతుల నుండి 36వేల దరఖాస్తులు స్వీకరించి ఆమోదయోగ్యమైన 977 కేసులను పరిష్కరించామన్నారు. మిగతా భూభారతి దరఖాస్తులు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామనీ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి స్పష్టం చేశారు. బిచ్కుందను కొత్త మున్సిపల్ గా ప్రభుత్వం గుర్తించిందని, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీలలో 100 రోజుల ప్రత్యేక కార్యచరణ చేపట్టి సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. అమృత్ పథకంలో మూడు మున్సిపల్ లో 180 కోట్ల రూపాయలతో నీటి సరఫరా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి అన్నారు. 7 నెలల కాలంలో రోడ్డు ప్రమాదాలు నివారణ యాక్షన్ పోలీస్ శాఖ చేపట్టిందని 44 మరణాలను తగ్గించారని కోదండ రెడ్డి ప్రశంసించారు. కామారెడ్డి జిల్లాలో నేర రహిత సమాజంగా మార్చడానికి మనందరం సహకరించాలని సూచించారు .కామారెడ్డి పంద్రాగస్టు వేడుకలలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పి రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, ఏఎస్పి చైతన్య రెడ్డి, డిఎఫ్ఓ నికిత , ఆర్డీఓ వీణ, జిల్లా అధికారులు, ఉద్యోగ ులు, తల్లిదండ్రులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణకు మళ్లీ చీకటి రోజులు...

*(మొదటి పేజీ తరువాయి)*

పదేళ్లలో కేసీఆర్ తెచ్చిన స్వర్ణ యుగం కాంగ్రెస్ రాబందుల పాలవుతుందని ఎవరూ ఊహించ లేదని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ స్వరాష్ట్రంగా మారి బానిసత్వ శక్తుల కబంధ హస్తాల నుంచి బయటపడిన సంతోషం పట్టుమని పదేళ్లలోనే మాయ మైందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజల హక్కులను హరించి బతికే కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం పేరుతో అదే బాని సత్వం,అదే అణచివేత మళ్లీ తెలంగాణలో కరాళ నృత్యం చేస్తున్నా యని ఆయన ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో అవే మోసాలు కొనసాగిస్తూ ప్రజలను అదే గోస పెడుతోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. విదేశీ సంతతికి చెందిన కాంగ్రెస్ బ్రిటిష్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని అభినవ ఈస్టిండి యా కంపెనీ అవతారమెత్తి దోచుకుతింటున్నదని ఆయనఆరోపించారు.బీజేపీ ఒక నార్తిండియా కంపెనీ అని ఆయన పేర్కొంటూ కాంగ్రెస్, బీజేపీ రెండూ దోపిడీ,దగాకోరు కంపెనీలేనని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతి,బీజేపీ దుర్నీతికి తెలంగాణ ప్రయోగ శాలగా మారింద న్నారు.ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు తెలంగాణను నిలువునా దోపిడీ చేస్తూ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు కప్పం కడుతున్నారని ఆయన అన్నారు. బీజేపీ తెలంగాణ పట్ల దుర్నీతి ప్రదర్శిస్తూ తెలంగాణపై పగ పెంచుకొని దగా చేస్తోందన్నారు. తెలంగాణకు దక్కాల్సిన సెమీకండక్టర్ పరిశ్రమ ఏపీకి తరలించి తెలంగాణ నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన బీజేపీకి తెలంగాణలో ఉండే అర్హత ఉందా?అని జీవన్ రెడ్డి నిలదీశారు.తెలంగాణపై కొనసాగుతున్న మోదీ సర్కారు వివక్ష పై నోరువిప్పని రాష్ట్ర బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల వైఖరి సిగ్గుచేటని ఆయన విమర్శించారు. తెలంగాణ అంటేనే కడుపులో కత్తులు పెట్టుకున్నట్లు,కండ్లల్లో కక్ష నింపుకొన్నట్లు వ్యవహరించే కాంగ్రెస్-బీజేపీ ద్వయం నిజరూపాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.నాటి ఆంగ్లేయుల వంకర బుద్ధే నేటి కాంగియులదని, అధికారంలోకి వచ్చాక ఎన్నికల హామీలను సమాధి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల గొంతు నులిమే తీరు చూస్తుంటే అసలు గాంధీజీ మార్గం కాకుండా గాడ్ సే పద్ధతి అనుసరిస్తున్నట్లు కనిపిస్తోందని ఆయన మండిపడ్డారు. తెలంగాణకు కాంగ్రెస్ కిరాయి,బీజేపీ పరాయి పార్టీ అని ఆయన అభివర్ణించా రు. తెలంగాణ ఆత్మ గౌరవం దెబ్బతీసేలా ఢిల్లీ పెత్తనం చేస్తోందన్నారు. కాంగ్రెస్,బీజేపీలను తెలంగాణ నుంచి తరిమికొట్టేందుకు ప్రజలంతా మరో సంగ్రామానికి సంసిద్ధులు కావాల్సిన సమయం ఆసన్నమైందని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య ఇందూర్**

79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జాతీయ పతాకాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలకు,మహిళలకు అధికారులు, అనధికారులకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహాసంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి కొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో రైతులకు రైతు భరోసా, రైతు బీమా,రుణమాఫీ, వంటి పథకాలను అమలు చేశామని తెలిపారు. నియోజకవర్గం మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి గృహ జ్యోతి,చేయూత పథకం, ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,ఉచిత 200 యూనిట్ల కరెంటు వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో



లబ్ధిదారులు ఉన్నారని అన్నారు.ఇప్పటివరకు రూరల్ నియోజవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులు చాలా సంతోషంగా ఉన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం 40 లక్షల నిరుపేదలకు ఉచిత రేషన్ కార్డులను పంపిణీ చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ.. వారి ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

*(మొదటి పేజీ తరువాయి)*

పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలందరికీ 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా, ఏఎంసి చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, మాజీ జెడ్పిటిసిలు ఉషా గౌడ్, సామెల్ తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చింతల శంకర్ నేత మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*(మొదటి పేజీ తరువాయి)*

చట్టాలు, నియమాలను గౌరవించి, సమాజంలో సత్సంకల్పాలను పెంపొందిస్తేనే నిజమైన స్వరాజ్యం సాధ్యమవుతుందన్నారు .బాన్సువాడను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. విద్య, వైద్యం, వ్యవసాయం, పల్లెప్రగతికి మరిన్ని పథకాలు తీసుకు వస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, డీఎస్పీ శ్రీ విఠల్ రెడ్డి,ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.అనంతరంపట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దఅశోక స్థూపాన్నిఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని స్మరించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు ఆకర్షణగా నిలిచారు.

# పోలీసులు ప్రజా భద్రత కోసం పనిచేయాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో, ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరిం చారు.ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, “స్వాతంత్ర్యం అనేది మన సమరయోధుల త్యాగం, పోరాటాల ఫలితం. ఆ త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి పౌరుడు దేశ ప్రగతి, సామాజిక ఐక్యత, ప్రజా భద్రత కోసం కృషి చేయాలి. పోలీసు సిబ్బంది సమాజానికి ఆదర్శంగా నిలిచి, క్రమశిక్షణతో, నిజాయితీతో విధులు నిర్వహించాలి” అని పిలుపు నిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి, స్పెషల్ బ్యాంక్ ఇన్స్పెక్టర్ టి శ్రీధర్ మరియు సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, డిపిఓ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ 75 వికలాంగుల విద్యార్థుల నృత్య ప్రదర్శన

**సూర్య ఇందూర్**



స్వాతంత్ర్య దినోత్సవం వేళ నిజామాబాద్ లో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అయ్యింది.. రాష్ట్రంలోనే తొలిసారిగా మానసిక దివ్యాంగులు ఇండిపెండెన్స్ డే నాడు ప్రభుత్వ కార్యక్రమంలో ప్రదర్శన ఇచ్చారు.ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 75 మంది మానసిక వికలాంగులు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అద్భుతంగా నృత్యం చేసి ప్రతిభ కనబరిచారు. నిజామాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ఇందుకు వేదికగా నిలిచింది.. జై హో.. జై హో అంటూ సాగిన పాటపై మానసిక దివ్యాంగులు చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది.. తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మానసిక దివ్యాంగుల ప్రదర్శన తిలకించారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి,పోలీసు కమిషనర్ సాయి చైతన్యలు సైతం ప్రదర్శనను చూసి మానసిక వికలాంగులను అభినందించారు. స్నేహా సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య అందుల పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.జ్యోతి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరిలు కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ చేతుల మీదుగా ప్రదర్శనకు గానూ సిద్దయ్య జ్యోతిలు ప్రశంసా పత్రం,జ్ఞాపిక అందుకున్నారు. వాస్తవానికి వారు అందరిలాంటి వారు కాదు...మానసిక వికలాంగులు... సమాజంలో చిన్న చూపునకు వివక్షకు గురవుతున్న వారు.. అయినా స్నేహా సొసైటీ ఆధ్వర్యంలో అనేక నైపుణ్యాలు పొందు తున్నారు.. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా స్నేహా సొసైటీ ద్వారా వారి నృత్య కళా నైపుణ్యం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించే అవకాశం వచ్చింది.. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఈ అవకాశం ఇప్పించి అరుదైన గౌరవం సొంతం చేసుకున్నారు.. కలెక్టర్ ప్రత్యేక చొరవతో మానసిక దివ్యాంగుల ప్రతిభను చూపించినందుకు స్నేహా సొసైటీ తరపున సిద్దయ్య జ్యోతిలు ఆనందం వ్యక్తం చేశారు.

# 79 వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండాను ఆవిష్కరించిన సిఐటీయు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటం కేవలం ఒక ఉద్యమం కాదని అది ఒక అపారమైన త్యాగాలకు ప్రతీక అని ఒకవైపు గాంధీజీ చూపించిన హింస మార్గం, కోట్లాదిమంది ఒక కొత్త స్ఫూర్తిని నింపిందని మరోవైపు సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ రాజ్ గురు చంద్రశేఖర్ ఆజాద్ లాంటి విప్లవ వీరులు సాయుధ పోరాటంతో కమ్యూనిస్టు బాటలో యువతను ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి



యువతను స్వతంత్ర పోరాటంలో జాగృతం చేశారని ఆనాటి స్వాతంత్ర పోరాటంలో హిందువులు ముస్లింలు సిక్కులు జైనులు బౌద్ధులు సోషలిస్టులు సెక్యులర్ వాదులు మాత్రమే స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని ఆరెస్సెస్, దాని అనుబంధ సంస్థలు సావర్కర్, హెగ్డే వార్ లాంటి మితవాదులు స్వాతంత్ర పోరాటానికి దూరంగా ఉన్నారని అరెస్టయినా సావర్కర్ బ్రిటిష్ ప్రభుత్వానికి దాదాపు 12 క్షమాభిక్ష ఉత్తరాలు వ్రాసాడని క్షమాభిక్ష తర్వాత కూడా బ్రిటిష్ వాళ్ళకి అనుకూలంగా పనిచేశాడని అన్నారు రాజ్యాంగాన్ని నమ్మని తాతకు స్వాతంత్రం వచ్చి 72 సంవత్సరాల వరకు కూడా నాగపూర్ లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేయలేదని చెప్పారు ఈ కార్యక్రమంలో పోచయ్య రాజేందర్ నాగరాజు భూపతి రెడ్డి రమేష్ బాలయ్య ఆశయ్య గంగారం రాజు తదితరులు పాల్గొన్నారు

## చుక్కాపూర్‌లో శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా ఆధ్యాత్మిక వేడుకలు

**సూర్య రాజంపేట**



శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం, చుక్కాపూర్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కామారెడ్డి, నిజామా బాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల నుండి వచ్చిన సుమారు 20 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి, ఈవో శ్రీధర్, భక్తులు పాల్గొని, వ్రతాల అనంతరం స్వామివారి ఆశీర్వచనాలు అందుకున్నారు.

## బిజెపి కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య బాన్సువాడ రూరల్**



79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బిజెపి బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను బిజెపి పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. వారి ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరం పునర్కితం కావాలని ఆకాంక్షించారు. దేశ ప్రజలం దరికీ 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, సిద్ది బాలరాజ్, ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు చీకట్ల రాజు బిజెపి నాయకులు గంగారం, తోట శంకర్ ,అశ్విన్, గోపాల్, రమేష్, టైలర్ రాజు, నాగరాజు, భూమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ పాఠశాల టాపర్ కు నగదు ప్రోత్సాహకం,సన్మానం

**సూర్య లింగంపేట్**



లింగంపేట్ మండలం పోల్కంపేట్ గ్రామానికి చెందిన విద్యార్థి కర్రె శివకుమార్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 531 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థికి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ సాజిద్ ఖాన్ 2000 వేల రూపాయలు నగదు ప్రోత్సాహకం అందజేశారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థికి నగదు ప్రోత్సాహకం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించాలంటే దానికి చదువు ఒకటే మార్గం అని అన్నారు. అందుకే విద్యార్థులంతా చదువుపై మక్కువ పెంచుకొని చదువును కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సూచించారు. కటికే పేదరికంలో కొట్టు మిట్టు ఆడుతు రెక్క ఆడితే కాని డొక్కాడని కర్రె బాలరాజు కుటుంబం అతని కుమారుడు కర్రె శివకుమార్ ను చదివించడం చాల గొప్ప విషయం అన్నారు. చదువు పేదరికానికి అడ్డు కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం పెద్ద పీట వేసి ఎన్నో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు ఉన్నత చదువుల కోసం గురుకుల పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మన ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ మన మండల కేంద్రంలోని మోతె ప్రాంతంలో 200 వందల కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను తీసుకొచ్చారన్నారని గుర్తు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఇలాగే నగదు ప్రోత్సాహకం ప్రతి సంవత్సరం అందజేస్తాని వెల్లడించారు. విద్యార్థి కర్రె శివ కుమార్ ను కాంగ్రెస్ నాయకుడు సాజిత్,పంచాయతీ కార్యదర్శి అశ్వక్, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు అభినందించారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

**సూర్య బాన్సువాడ రూరల్**

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారంబాన్సువాడలోని స్పార్క్ మైండ్స్ పాఠశాల ప్రాంగణంలోవేడుకలనుఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి, దేశభక్తి గీతాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన పిరమిడ్ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు దేశభక్తి నినాదాలు చేస్తూ సింక్రనైజ్‌గా చేసిన ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ట్రస్ట్అధ్యక్షులు పాశం రాజిరెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ వేణు గౌడ్, డైరెక్టర్లు గణేష్, కిరణ్, అరుణ్, సంతోష్ కుమార్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## అలయ నిర్మాణానికి ఎమ్మెల్సీ కవిత ఆర్థిక సహాయం

**సూర్య బోధన్**



బోధన్ మండలం సంఘం గ్రామం లో మైసమ్మ గుడి నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తన వంతు సహాయంగా నిజామా బాద్ జిల్లా స్థానిక సంస్థల శాసన మండలి సభ్యురాలు కవిత రూ. 50 వేలు అందజేశారు. కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షు లు తోట శ్రీనివాస్, రైతు అధ్యక్షులు మాణిక్ వెంకటరెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ హనుమంతు, మాజీ సొసైటీ చైర్మన్ అబ్బారెడ్డి, విట్టల్ రెడ్డి, శంకర్, రాములు, బాలు, సిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు ఆర్ సాయిలు, అబ్బులు, సతీష్, మహేందర్, సాయిలు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్సీ కవితకి ఎల్లవేళల రుణపడి పడి ఉంటామని గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**సూర్య నసురుల్లాబాద్.**



నసురుల్లాబాద్ మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుక్రవారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. నస్రుల్లాబాద్ గ్రామం బీఆర్ఎస్ పార్టీ తరపున నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొదటిబహుమతి 5,000,రెండో బహుమతి 3,000, మూడో బహుమతి 2,000 రూపాయలు విజేతలకు అందజేశారు. అదేవిధంగా విద్యార్థులను సన్మానించడంతో పాటు మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానో పాధ్యాయులను కూడా ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ అరిగే సాయిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వనం వెంకటేశ్వర్‌రావు , ,నరసింహులు గౌడ్, సాయిలు, మోసిన్, సాయి కుమార్, దొంతి భాస్కర్, అల్లం గంగారం, తరుణం పోచయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా క్రెడా ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అండ్ ఏజెంట్స్ అసోసియేషన్ (KREDAA) ఆధ్వర్యంలో అధ్యక్షుడు లక్ష్మీనరసాగౌడ్ 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. క్రెడా సభ్యులందరూ సుమారు 300 మంది ఈ వేడుకల్లో పాల్గొనడం జరిగింది, అంతే కాకుండా హైదరాబాద్ తర్వాత ఎంతో పేరియడ్ని కదా అన్న తేడా సంఘము కామారెడ్డి లో ఉన్నది కామారెడ్డి చుట్టుపక్కల స్థిర స్థిరాస్తి వ్యాపారం పొందుకుంటుంది. కామారెడ్డి జిల్లా అభివృద్ధిలో ఎంతో కీలకంగా క్రెడా సహాయ సహకారాలు ఉంటాయని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడా సభ్యులు ఉపాధ్యక్షులు దేవదాసు కార్యదర్శి చంద్రనాయక్ రాజలింగం ఆడిటర్ శ్రీనివాసరెడ్డి రాధా కిషన్ శ్రీనివాసరెడ్డి దేవసేన పటేల్ శేఖర్ నరసింహులు సతీష్ దశ గౌడ్ హరీష్ సంజీవ్ లక్ష్మన్న. తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సూర్య మోర్తాడ్**



ఆగస్టు 15న భారత దేశపు స్వాతం త్ర్య దినోత్సవంగా జరుపు కుంటా రని, 1947 ఆగస్టు 15 న భారత దేశం వందల ఏళ్ల బానిసత్వం నుండి విడుదలైన రోజు కాబట్టి దానికి గుర్తుగా ఈ వేడుకలు జరుపుకుం టామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రం లోని క్లబ్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను క్లబ్ అధ్యక్షులు సంజీవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. క్లబ్ సభ్యులు స్వీట్స్ పంచుకొని ఈ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అధ్యక్షులు సంజీవ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిపిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారని గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటాల ఫలితంగా దేశానికి 1947 ఆగస్టు 14న అర్ధరాత్రి సమయంలో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైర్ పర్సన్ మామి డాల మనోహర్, ప్రోగ్రాం చైర్మన్ సామ శ్రీనివాస్, క్లబ్ ట్రెజరర్ నిమ్మ రాజన్న, క్లబ్ సభ్యులు దడివే మోహన్, కడపటి రాజేశ్వర్, తీగల రమేష్ రెడ్డి, చొక్కాయి గంగారెడ్డి, వాంకారి శ్రీనివాస్, బోగ లింబాద్రి, ముస్కు రమేష్, సామ జగన్నాథ్, కొప్పుల రాజశేఖర్, పుప్పాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట వైద్యాధికారికి ఉత్తమ అవార్డు

**సూర్య రాజంపేట**



రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ మహా లక్ష్మి శుక్రవారం ఉత్తమ అవార్డు అందజేశారు స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కామారెడ్డిలో జరిగిన కార్యక్రమము ఆమెకు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ చైర్మన్ కోదండ రెడ్డి జిల్లా కలెక్టర్ అశ్విన్ సాంగవాన్ చేతులమీదుగా ప్రశంస పత్రం అందజేశారు. హెల్త్ సూపర్వైజర్ మొహమ్మద్ మంజూర్ మా పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ కు అభినందనలు.

# వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**- ఘనంగా పంద్రాగస్టు వేడుకలు - జిల్లా కేంద్రంలో భారీ త్రివర్ణ పతాక ఊరేగింపు**
**- కామారెడ్డిలో మారుమోగిన అమరవీరుల త్యాగాలు**

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో, జిల్లాలోని 25 మండ లాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని గవర్న మెంట్ జనరల్ హాస్పిటల్ లో సూపర్డెంట్ డాక్టర్ పెరుగు వెంకటేశ్వర్లు త్రివర్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మెడికల్ తో మెడికల్ సిబ్బందితో వైద్య సేవలపై అప్రమత్త త సూచనలు చేశారు. జాతీయ స్వతంత్ర ఉద్యమ ంపై మెడికల్ కళాశాల సూపర్డెంట్ ప్రసంగం చేశారు. గవర్నమెంట్ హాస్పిటల్ లో ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు వైద్యులు పారామెడికల్ సిబ్బంది మెడికో లు పాల్గొన్నారు. జిల్లా కేంద్రం లో వాడవాడలో ప్రభుత్వ ప్రైవేటు స్కూల్ విద్యార్థులు భారీ త్రివర్ణ పథకాన్ని ఊరేగిం చారు. వందేమాతరం, స్వాతంత్ర పోరాట



యోధుల త్యాగాలను నినాదాలు చేశారు. జిల్లా వ్యాప్తంగా 25 మండలాలలో పంద్రాగస్టు వేడుకలను, ప్రభుత్వ ఆఫీసులు ప్రధాన కూడళ్లు ప్రజా సంఘాలు ఇతర సేవా సంఘాలు ఘనం గా నిర్వహించుకున్నారు. జిల్లా కోర్టులు ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్, ఎస్పీ ఆఫీసులో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా పరిషత్ లో, కామా రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ చందర్, ఆర్ డి ఓ ఆఫీస్ లో ఆర్డీవో వీణ, డీఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ నరహరి, దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో సిఐ రామన్, జిల్లా కాంగ్రెస్ ఆఫీసులో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షు లు కైలాస్ శ్రీనివాసరావు, బిజెపి ఆఫీసులో జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, సిపిఎం ఆఫీస్ లో జిల్లా పార్టీ సెక్రటరీ చంద్రశేఖర్, హాయ్ ఆ కళాశాలలో ప్రిన్సిపల్స్, ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు ప్రైవేట్ పాఠశాలలో వాడ వాడల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి పంద్రాగస్టు వేడుక లను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీసులు భారీ ఎత్తున బందో బస్తు నిర్వహించారు పట్టణంలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.

## క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణ కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవా రం ఉదయం పంద్రా గస్టు సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటి పల్లి వెంకటరమణ రెడ్డి అనంతరం ఆయన మాట్లా డుతూ అహింసాయుత పోరాట మార్గంలో బానిసత్వం నుండి విముక్తి కల్పించారు. హర్ ఘర్ తెలంగాణ వాడవాడల మువ్వనల జెండా ఎగరవే యాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం పట్టణం లోని మొబైల్ షాప్ యూనియన్ వారి ఆహ్వానం మేరకు సిరిసిల్ల రోడ్డులో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా యూనియన్ వారు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా యూనియన్ నాయకుల సమస్యలను ఏమైనా ఉంటే అందరు కలిసి పరిష్కరించుకోవాలని ఆయన పిలుపుని చ్చారు. ఆయనతో పాటు బిజెపి జిల్లా కార్యదర్శి నరేందర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి ఇతర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకల్లో 3 అవార్డులు పొందిన షర్బని రాజేశం

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గ్రామీణ అభివృద్ధి పంచా య తీరాజ్ సంస్థ ఉద్యోగి షర్బని రాజేశం 79 పంద్రా గస్టు వేడుకలలో మూడు అవార్డు లు పొందారు. పిట్లం మండల ఇందిరా క్రాంతి పథకంలో పనిచే స్తున్న రాజేశం బ్యాంకు లీకేజీ ఇన్స్టిట్యూషనల్ బిల్డింగ్ విభాగాలలో ఉత్తమ సేవలు అందిం చినందుకు అవార్డులు పొందా రు. రాజేశం పిట్లం మండలంలో ఇందిరా క్రాంతి పథంలో సిసిగా చేస్తు న్నారు. మహిళా సంఘాలు అభివృద్ధి చెందడానికి రాజేశం విశేష కృషి చేస్తున్నా రు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇప్పించడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇన్స్టిట్యూషన్ బిల్డింగులో మహిళా సంఘాల బలో పేతానికి పాటుపడుతు న్నారు. మహిళా సంఘాల రుణాల అందించడంలో బ్యాంక్ లింకేజీ పెంచడంలో, సంస్థాగత నిర్మాణంలో కృషి చేస్తూ మహిళల అభివృద్ధి పాటుపడుతున్నందుకు మూడు అవార్డులు పొందారు. శుక్రవారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర చేతుల మీదుగా రాజేశం అవార్డులు పొందారు. మూడు అవార్డులు పొందిన షర్బని రాజేశం కి పలువురు ఉద్యోగులు అభినందించారు.

## బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులకు సన్మానం

**సూర్య- బిక్కనూర్**



79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామ శివారులో వ్యవసాయ క్షేత్రంలో జాతీయ జెండాను ఎగుర వేసిన అనంతరం ఉత్తమ రైతులను, ఆర్మీ జవాన్లను ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కాటిపల్లి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న కిసాన్ కిసాన్ నిధి, రైతులకు కల్పిస్తున్న బోనస్ ఇతర సదుపాయాలను వివరించారు. అలాగే దేశ రక్షణ కోసం సైనికుల అన్ని విధాల స్వేచ్ఛనిచ్చి సర్జికల్ స్ట్రైక్ ,ఆపరేషన్ సింధుర లతో దేశ సత్తాను ప్రపంచానికి చాటి చెప్పాడని దేశ ప్రధాని నరేంద్ర మోడీకీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి అగ్రికల్చర్ సెల్ కన్వీనర్ పొట్టిమీది గంగారెడ్డి, మండల ఇన్చార్జ్ ఏనుగు శ్రీధర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు ఆనందరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిగారి రమేష్ రెడ్డి, బస్వారెడ్డి,సుధాకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాజయ్య,మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్,రంజిత్, రామచంద్రం,మోతే ప్రమీల గ్రామ అధ్యక్షులు,బూత్ అధ్యక్షులు రైతులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ఉత్తమ ఏపీఎంగా సాయిలు

**సూర్య- బిక్కనూర్**



ఉత్తమ ఐకెపి ఎపిఎంగా బిక్కనూర్ ఎపిఎం సాయిలు ఎంపికయ్యాడు. 79 వ స్వా తంత్ర దినోత్సవాన్ని పురస్కరి ంచుకొని జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ఉత్తమ ఏపీఎంగా సాయిలు ప్రశంసా పత్రా న్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 7 సంవత్సరా లుగా రాజంపేట మండలంలో ఉత్తమ సేవలు అందించినం దుకు తనకు ఉత్తమ పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా రాజంపేట, బిక్కనూర్ మండలాల ఐకెపి సిబ్బంది సాయిలును అభినందిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి అధికారులు ఉన్నారు.

## క్యాంప్ ఆఫీస్, జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య ఇందూర్**



79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి తన క్యాంప్ ఆఫీస్ తో పాటు జిల్లా పరిషత్ కార్యాలయ ంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హోదాలో జాతీయ పతాకాలను ఆవిష్కరిం చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, టీజీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, కార్యదర్శి అమృత్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో రాజంపేట మల్టీ స్పెషాలిటీ ఆసు పత్రి ముందు డాక్టర్ పెద్ద సిద్ధ రాములు జాతీయ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగం మూతుల ఫలమే నేడు మనం స్వాతంత్రం జరుపుకుంటున్నామని అదేవిధంగా నేటి యువత కూడా వారి అడుగుజాడల్లో నడవాలని సూచి ంచారు ఈ కార్యక్రమంలో సతీష్.ప్రసాద్. శ్యామ్ రావు. పలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన శ్రావణి దేవేందర్ రెడ్డి

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలోని విలేజ్ పార్క్ వద్ద జాతీయ జెండానుఆవిష్కరించిన గ్రామమాజీ ఎంపిటిసి సభ్యురాలు శ్రీమతి పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్రెడ్డి ఆవిష్కరించి, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.స్వాతంత్ర్య సాధనకోసం అలుపెరుగని పోరాటం చేసిన మహ నీయులత్యాగాలను స్మరించుకున్నారు. వారిఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరూపు పునరంకితం కావాలని ఆకాంక్షిం చారు. గ్రామ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు పట్లోళ్ల దేవేందర్రెడ్డి,సునుగురుబసవయ్య, కమ్మరి నర్సింలు,గుజ్జరి రంజిత్ కుమార్, కమ్మరిచిన్నగంగారం, మాజీ మజీద్ సెక్రెటరీసయ్యద్ మంజూర్,మాజీఉప సర్పంచ్ మంద శ్రీనివాస్,బోర్లం గ్రామ స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సాయికుమా ర్, పాఠశాల హై స్కూల్ హెచ్ఎం వెంకటరమణ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం గోపి, మాజీ వార్డ్ మెంబర్ సింగరి సంతోష్ కుమార్ ,మాజీ సదర్స్ దడిగా అహ్మద్ షేక్ మహబూబ్ మాజీఉపసర్పంచ్ మమ్మాయి కాశీరాం, యువజన సంఘాల సభ్యులు, అంబేద్కర్ సంగం సభ్యులు, మైనారిటీ సోదరులు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



79 వ స్వాతంత్ర దినోత్సవ వేడు కలు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక సిద్ధార్థ విద్యాల యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల ఉపాధ్యా యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి సుధాకర్ జాతీయ జెండా ను ఎగరవేశారు. అనంతరం పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహనీయుల వేషధారణ పట్టణవాసు లను ఎంతగానో ఆకట్టుకుంది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ సంపత్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో సునీత, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏ ఈ సంకీర్త్, ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యాధికారి హేమిమా, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు

## ఉత్తమ వైద్యాధికారిగా బిక్కనూర్ పిహెచ్సి వైద్యురాలు

**సూర్య- బిక్కనూర్**



ఉత్తమ వైద్యాధికారిగా బిక్క నూర్ పి హెచ్ సి వైద్యురా లు హేమీమా ఎంపిక య్యారు. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకొని జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ఉత్తమ వైద్యాధికారిగా హెమిమాకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తోటి సిబ్బంది సహకారంతో వైద్య సేవలు అందిస్తూ ఉత్తమ ప్రశంస పత్రం పొందడం అభినందనీయమ న్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి అధికారులు ఉన్నారు

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- ఎగిసిన మువ్వన్నెల జెండా - వాడ వాడల్లో సంబరాలు**

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

ఆర్మూర్ డివిజన్ పరిధిలో గల భీమ్ గల్, ఆర్మూర్ నియోజక వర్గాల తో పాటు పట్టణంలో 79వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వాడ వాడల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో, ఆయా రాజకీయ పార్టీల కార్యాలయాల్లో, ప్రజా సంఘాలు, ప్రైవేట్ అసోసియేషన్లు, ఆయా యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తిని చాటారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఆర్మూర్ పట్టణంలో యూత్ సభ్యులు మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించి స్వాతంత్ర దినోత్సవ వేడుకల నినాదాలు చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశమంతా ఐక్యంగా ఉండాలని, కుల మతాలకు అతీతంగా కలిసి మెలిసి ముందుకు సాగాలన్నారు. దేశం కోసం ప్రాణాలు లెక్క చేయకుండా పోరాటం చేసి స్వాతంత్రం సాధించిన అమరవీరులను స్మరించుకోవాల్సి అవసరం ఉందన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అభిగ్యాన్ దాల్మియా జాతీయ పథకాన్ని ఎగురవేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి ఉండాలని, తమ విధులను నిర్వర్తిస్తూ ముందుకు సాగాలన్నారు. దేశం కల్పించిన హక్కులను కాపాడుకోవాలని సూచించారు. మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజు ఆధ్వర్యంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణాభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. కార్యాలయం సిబ్బందితో పాటు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఎసిపి వెంకటేశ్వర రెడ్డి జాతీయ పథకాన్ని ఎగురవేశారు. ఎసిపి మాట్లాడుతూ పోలీసులు తమ విధి నిర్వహణలో బాధ్యత కలిగి ఉండాలన్నారు. బాధితుల పక్షాన నిలవాల్సిన అవసరం ఉందన్నారు. డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల విద్యా వనరుల కార్యాలయంలో ఎంఈఓ రాజాగంగారం జాతీయ పతాకన్ని ఎగురవేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో చైర్మన్ సాయిబాబా గౌడ్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జీవన్, డైరెక్టర్లు పాల్గొన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గం ఇంచార్జ్ రాజేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్ లు పతకవిష్కరణ చేశారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు మందుల బాలు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని సిఎస్ఐ సెయింట్ పీటర్స్ చర్చ్ ఆవరణంలో రెవరెండ్ డాక్టర్ మన్నె శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి లో గల ఏడవ వార్డు తిరుమల కాలనీలో మహిళల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జాతీయ పథకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చెంగల ఆరాధన, సరస్వతి, సుజాత, లత, సంజన, భాగ్య, మనిషా, భూమిక, అరుణ సరోజ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షునిగా అచ్చుకట్ల జీవన్

**సూర్య బాన్సువాడ**



బాన్సువాడ పద్మశాలి కమిటీ అధ్యక్షుడిగా దంత వైద్యులు అచ్చుకట్ల జీవన్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. శుక్రవారంస్థానిక మార్కండేయ మందిరంలో బాన్సువాడమండలంలోని అన్ని గ్రామాల పద్మశాలి పెద్దలు,సంఘ సభ్యుల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ జరిగింది. జిల్లాఅధ్యక్షులుసిరిగదేలక్ష్మీ నరసింలు ఆదేశాల మేరకు, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగంగంగాధర్ అధ్యక్షతన మండలపద్మశాలి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గూడ శ్రీనివాస్, కోశాధికారిగా పద్మరమేష్, ఉపాధ్యక్షులుగా అందే చిరంజీవి, గడ్డం శ్రీనివాస్, కార్యదర్శులుగా సుప్పని రాజు, అంద చంద్రశేఖర్ లను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అచ్చుకట్ల జీవన్ మాట్లాడుతూ, పద్మశాలి సంఘం ఐక్యత, అభివృద్ధి, మరియు యువతలో సాంఘిక చైతన్యం పెంపొందించడమేలక్ష్యం అని పేర్కొన్నారు. మన కులం ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ప్రతి గ్రామంలో సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. సమాజంలో విద్య, ఉద్యోగాలు, వ్యాపారరంగాల్లో పద్మశాలిలు మరింత ముందుకు సాగేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. పెద్దలు, యువత అందరూ కలసి పనిచేస్తేనే సంఘం మరింత అభివృద్ధి చెందుతుందన్నా రు. నూతనంగాఎన్నికైన అధ్యక్షుడిని సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గౌంట్యల బాలకృష్ణ, జిల్లా కాశి నాథ్, గూడ శ్రీనివాస్, నరహరి, అల్లి వెంకటేష్, అంద్యాల శ్రీధర్, గత్క నరహరి తదితర పెద్దలు పాల్గొని, కొత్తగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య- బిక్కనూర్**



ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల పాలకవర్గ పదవీ కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడగిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చిత్రప టాలకు మండల కేంద్రంలోని స్థానిక సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి, నర్సింలు, అంబల్ల మల్లేశం, మద్దూరి నర్సింలు, జేపీ వెంకట్ గౌడ్, సాజిద్, సాయిలు, జయమ్మ, దప్పు జ్యోతి, సొసైటీ సీఈఓ, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేసిన బిజెపి నాయకులు..!

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యం లో శుక్రవారం 79 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గాంధీచౌక్ వద్ద , భారతీయ జనతాపార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బత్తిని,దేవేందర్ జిల్లా నాయకులు సాయిలు పట్టణ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేశ్,మండల అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు, జనరల్ సెక్రటరి కుచులకంటి,శంకర్, శ్రీను మహిందర్, బోడ్ల,సాయిలు మాజీ అధ్యక్షులు సతీష్, మాజీ జనరల్ సెక్రెటరీ నరేష్ ఉపాధ్యక్షులు అల్లం, పండరి, సాయిరెడ్డి ,వెంకట్ రెడ్డి కార్యదర్శి బంజాపల్లి, శివ కుమార్, సరిచంద్ కోశాధికారి గజానంద్ వంగపల్లి కాశీనాథ్ సీనియర్ నాయకులు,బాల్ రాజ్, మర్రి ,బాలయ్య సత్యం,సాయిలు ,శ్రీనివాస్ మహిళా, మోర్చ అధ్యక్షురాలు, సుజాత, యువ నాయకులు శివకుమర్, లింగపురం సాయిలు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో 79 వ స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. నిజాంసాగర్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బిక్షపతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గంగాధర్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శివ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రోహిత్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలె మల్లికార్జున్ లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

## హాసకొత్తూర్ గ్రామంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కమ్మర్ పల్లి**




మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో విజేత కళా సంఘ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించరూ,కళా సంఘం వద్ద అధ్యక్షుడు జాతీయ జెండాను ఆవిష్కరణ అనంతరం వేడుకలో భాగంగా విద్యార్థులకు నృత్యాలు మరియు క్రికెట్ టోర్నమెంట్ వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలిపొందిన విద్యార్థులకు విజేత యువజన కళా సంఘ అధ్యక్షుడు బద్దం రవి విద్యార్థులకు సంబందించిన మంచి పుస్తకాలు ఇతర బహుమతులు పంపిణి చేశారు. ఈ సందర్బంగా విజేత కళా సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమ చదువుతో పాటు క్రమశిక్షణ మరియు ఆటపాటలు కూడా చాలా ముఖ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమం కళా సంఘంతో పాటు వీడీసీ అధ్యక్షుడు దర్పల్లి సతీష్ సభ్యులు మరియు మాజీ ఎంపీటీసీ తెడ్డు రాజన్న,మాజీ సర్పంచ్ బక్కురి గోపి గ్రామంలోని సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## 12 వార్డులో జెండా ఎగరవేసిన బీఆర్ఎస్ నాయకులు కాసర్ల స్వామి

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని దేవుని పల్లి పరిధిలోగల గాయత్రి నగర్ లో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులతో అంగన్వాడి చిన్నారులతో అంగరంగ వైభవంగా స్వతంత్ర దినోత్సవాన్ని నిర్వహించి ఈ సందర్భంగా వారినిఎంతో అభినందించి ఆటపాటలతో చిన్నారులతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు చూడ ముచ్చటగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాసర్ల స్వామి పోలీస్ కృష్ణాజిల్లా వెంకట్రావు అంగన్వాడీ టీచర్ మీసాల అనసూయ,అంగన్వాడీ సూపర్వైజర్ కాలనీవాసులు చిన్నారులు తదితరులుపాల్గొన్నారు.

## మండలంలోని వాడవాడలో ఎగిరిన త్రివర్ణ పతాకం

**సూర్య బీబీపేట్**



మండల కేంద్రంలో శుక్రవారంనాడు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని అధికారులు, నాయకులు, యువజన సంఘాలు,ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు,జాతీయ జెండాను ఎగురవేశారు. గ్రామ పంచాయతీలలో ఆయా సెక్రటరీలు గ్రామలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ గంగ సాగర్, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై ప్రభాకర్ ,ఎంపీడీఓ కార్యాలయం వద్ద స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ జెండా లను ఆవిష్కరించారు. ఈ యెక్క కార్యక్రమం లో ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్, మండలంలోని నాయకులు,అధికారులు హాజరు అయ్యారు. ఈకార్యక్రమంలో డి సి మం ఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుతారి రమేష్, వివిధ పార్టీ ల నాయకులు ప్రేమ్ కుమార్, తేలు సత్యనారాయణ,బుమాగౌడ్, రమేష్, బత్తిని జనార్దన్,దుంప నర్సింలు,రాము గౌడ్,శ్రీనివాస్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ భవన్ నందు జాతీయ పతాక ఆవిష్కరణ

**సూర్య ఇందూర్**

ఈ రోజు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు చోట్ల జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. కాంగ్రెస్ భవన్,రైల్వే స్టేషన్ వద్ద రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, గాంధీ చౌక్ నెహ్రూ పార్క్ వద్ద నూడ చైర్మన్ కేశ వేణు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాతంత్య పోరాటం అవుసులు బాసిన అమరవీరులందరికీ నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం లో తమ ప్రాణాలు అర్పించి మనకు స్వచను అందించిన అమరవీరుల ఆలోచనలు,ఆశయాలను అందరూ ముందుకు తీసుకువెళ్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రస్తుతం కొందరు దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతిస్తూ,దేశాన్ని మతాల



వారిగా విభజించే ప్రయత్నాన్ని అందరం తిప్పికొట్టాలని ఆయన అన్నారు. మరొక్క సారి జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నుడ చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ దేశ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ఎందరో మహనీయులు తమ ప్రాణాలను అర్పించి స్వాతంత్ర్యం తెచ్చారని,వారి త్యాగాలకు అర్థం ఉండే విధంగా మనమందరం మత కుల బేధాలు లేకుండా కలిసి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు.

ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్ జిల్లా మరియు నగర ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,రామార్తి గోపి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, NSUI రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా obc అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా St సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్,మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ జావీద్ అక్రమ్,మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షులు మఠం రేవతి, ఈసా,వినయ్,పోల ఉష,గాజుల సుజాత,మలైకా బేగం,అపర్ణ, బొబ్బిలి రామకృష్ణ,కేశ మహేశ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయిక్లబ్ ఆవరణలో అధ్యక్షులు రామకృష్ణ జాతీయ జండా ఆవిష్కరించారు. ఇటీవల జర్నలిస్టు క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు ఐశ్వర్యం హోమ్స్ & బిల్డర్స్ ఈ టోర్నమెంట్ కు స్పాన్సర్స్ గా సహకారం అందించారు. క్రికెట్, షటిల్, చెస్, క్యారం పోటీల్లో క్రీడా స్ఫూర్తిని చాటిన జర్నలిస్టులకు ఆ సంస్థ నిర్వాహకులు మంతం మధు బహుమతులు అందజేశారు నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడులకు లోనవుతున్న జర్నలిస్టులు ఆటల పోటీలతో ఒత్తిడులు దూరం అవుతాయని ఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటారని మంతం మధు అన్నారు. జర్నలిస్టు కార్యక్రమాలకు ఎల్లప్పుడు సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శేఖర్,అఖిల్ యాదవ్,పటాకుల భూషణ్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బెంచీల వితరణ

**సూర్య బీబీపేట్**




మండల కేంద్రంలోని యాడవరం గ్రామంలో ప్రాథమిక పాఠశాల లలో విద్యార్థులకు కనీస సౌకర్యాలైన కూర్చోడానికి బెంచీలు కూడా లేని సందర్భంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మన గ్రామ పెద్దలతో కలిసి దాతల్ని సంప్రదించగా దుద్దెల ఫౌండేషన్ - బీబీపేట్ వారు సహృదయంతో ముందుకు వచ్చి మన ప్రాథమిక పాఠశాలకు 20 బెంచీలు వితరణ చేయడమైనది. ఇందుకుగాను దుద్దెల ఫౌండేషన్ బీబీపేట్ వారికి మరియు ఇందుకు సహకరించిన గ్రామ పెద్దలకు యాడవరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. దుద్దుల ఫౌండేషన్ సభ్యుడు దుద్దెల ప్రసాద్ కు పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్ రావు, ఎంపీటీసీ లక్కర్స్ రవి, వెంకట్, మాజీ డైరెక్టర్ బాపురెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం

### మహిళకు గాయాలు

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్గల్ మండల కేంద్రానికి సమీపంలో జాతీయ రహదారి 161 పై శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. పెద్ద కొడప్గల్ గ్రామానికి చెందిన మాడు సాయవ్వ వ్యవసాయ పనుల నిమిత్తం రోడ్డు దాటుతున్న సమయంలో సంగారెడ్డి వైపు నుండి దెగ్లూర్ వైపు వెళ్తున్న కారు ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య మాక్లూర్**



మండలంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలు,ప్రభుత్వ కార్యాలయాలు,ప్రైవేట్ సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలా డింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆకుల శేఖర్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బ్రహ్మానంద రెడ్డి,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజశేఖర్,విద్యుత్ ఉపకేంద్రంలో ట్రాన్స్కో ఏఈ మిథున్,జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,మండల పరిషత్ సిబ్బంది,పోలీసులు పాల్గొన్నారు.

## బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య బాల్కొండ**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల మైదానంలో జాతీయ జెండాను ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ ఎగురవేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడారు , ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటి సాధించిన విద్యార్థులకు విద్యార్థులకు నగదు పురస్కారాలను తోపారం మోహన్ ఉపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు జి సురేష్ కుమార్ అందజేశారు, అనంతరం విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్ , మాజీ సర్పంచ్ తౌటు గంగాధర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ , బాల్కొండ యువజన కాంగ్రెస్ ఉపాఅధ్యక్షులు వివేక్, మజారుద్దీన్, చాంద్ పాషా మరియు ఉపాధ్యాయులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ లో నూతన వధూవరులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆశీర్వదిం చారు. నిజాంసాగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామ్మోహన్ గుప్త కుమారుడి విందు మహోత్సవం సందర్భంగా శుక్రవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నిజాంసాగర్ మండల కేంద్రంలో జరిగిన వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్,నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురేసిన జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

**సూర్య ఇందూర్**



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లను పురస్కరించుకుని నిజామా బాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలకు జీవన్ రెడ్డి స్వాతం త్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పరాయిపాలకుల చెర వీడి దేశం స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన జిల్లాకు చెందిన పలువురు స్వాతంత్ర సమరయోధుల త్యాగ నిరతిని జీవన్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు, మాజీ జడ్పీటీసీ లు బాజిరెడ్డి జగన్, మెట్టు సం తోష్, ప్రభాకర్, వైశాలిని రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,పూజ నరేందర్, అభిలాష్, తెలంగా ణ శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జీవన్ రెడ్డి బీఆర్ఎస్ నేత బాజిరెడ్డి గోవర్ధన్ నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు జీవన్ రెడ్డి 79వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలో 79 వ స్వాతం త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెంజల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద తాహసిల్దార్ ఆసియా ఫాతిమా, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో కరుణాకర్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చంద్రమోహన్, ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రత్యేకధికారులు, పంచాయతీ కార్యదర్శులు మువ్వెన్నెల జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేటు కార్యాలయాల వద్ద జెండాలను ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## సంగీతం రిజర్వాయర్ మూడు గేట్లు ఎత్తివేత

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండలంలోని సింగీతం రిజర్వాయర్ మూడు గేట్ల ద్వారా 600 క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువలోకి విడుదల చేశారు. శుక్రవారం మధ్యాహ్నం నీటిపారుదల శాఖ ఏఈ ఈలు శివకుమార్, సాకేత్ లు ప్రత్యేక పూజలు చేసి నీటిని విడుదల చేశారు. రిజర్వాయర్ నీటిమట్ట సామర్థ్యం 416.55 మీటర్లు కాగా ప్రస్తుతం రిజర్వాయర్ లో415.90 మీటర్ల నీరు నిల్వ ఉందన్నారు. రిజర్వాయర్ ఎగువ భాగంలో నుండి సుమారు 300 క్యూసెక్కుల వరద నీరు ఇన్ ఫ్లో గ వచ్చి చేరుతూ ఉండడంతో మూడు గేట్ల ద్వారా 600 క్యూసెక్కుల నీటిని ప్రధాన కాలువలోకి విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య - బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన చెన్నప్పగారి కిష్టారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గుండె నిబ్బరంతో ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల్ చంద్రం, పార్టీ సీనియర్ నాయకులు శివలింగం,నవీన్,సంతోష్, శేఖర్ పాల్గొన్నారు.

# ఓట్ చోర్... గద్దె చోడ్... నినాదం గడప గడపకు తీసుకెళ్లాలి

**- ప్రజాస్వామ్యాన్ని బిజెపి కూని చేస్తుంది. - నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి.**

**- మాసాని చెరువు నుండి నిజాంసాగర్ కెనాల్ కు నీళ్లు విడుదల**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ఓట్లను చోరీ చేసిందని రాహుల్ గాంధీ నిరూపించారని, ఓట్ చోర్...గద్దె చోడ్.. నినాదంతో ప్రతి వాళ్లకు గడప గడపను తీసుకెళ్తామని నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. భారతదేశ రాజ్యాంగం గొప్పదని, అనేకమంది మహనీయుల త్యాగాల వల్ల స్వాతంత్రం వచ్చిందని, మన దేశం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రాణ త్యాగాలు చేశారని, స్వాతంత్రం వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అధ్యక్షునిగా బిఆర్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ నియమించింది అని అన్నారు. బిజెపి ప్రభుత్వం కర్ణాటకలో 90 వేల దొంగ ఓట్లు కొత్తగా చేర్చారని, బీహార్లో చాలా ఓట్లు తొలగించిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఓటు హక్కు అని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం



ఎంతో ఉందని అన్నారు. జై బాబు జై భీమ్ జై సంవిధన్ భాగంగా గ్రామ గ్రామాన గడపగడపకు వెళ్లి ఓట్ చోర్.. గద్దె చోడ్ అనే నినాదంతో ముందుకు సాగుతూ ప్రజలకు వివరిస్తామని అన్నారు. అలాగే మోపాల్ మండలం న్యాల్కాల్ గ్రామంలో ని మాసాని చెరువు కు అలీ సాగర్ లిఫ్ట్ నుంచి నీటి విడుదల చేయగా, శుక్రవారం రోజు చెరువు నుండి కాల్వకు ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి నీటిని విడుదల చేశారు. పదిహేను వేల ఎకరాలకు పంట పొలాలకు ఈ నీరు చేరుతుందని అన్నారు. ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ తో మాట్లాడిన తర్వాత నీటిని వదలడం జరిగిందని,రైతుల రైతులు సంతోషంగా ఉండడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రైతులకు ఎరువులు విత్తనాలు సకాలంలో ఇచ్చినమని, వదిన నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని పంట పొలాలు సరిపోయేంత వాడుకోవాలని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సొసైటీ ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రాథమిక సహకార సంస్థలు తీరు బాగుందని లాభాల్లో ఉన్నాయని అన్నారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు రుణమాఫీ రైతు భరోసా వంటి పథకాలను అమలు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, సొసైటీ చైర్మన్ మోహన్, మండల అధ్యక్షులు సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ రావు, సతీష్, పెద్ద ఎత్తున రైతులకు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయ సాధనకు పాటుపడాలి ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**




దేశ స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన మొదట జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలొ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లారా గ్రామంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు.. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.. వారి ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.. విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకొని దేశ ప్రగతిలో పాలు పంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు, క్రమశిక్షణతో పాటు వారిలో దేశభక్తి భావాలు పెంపొందించే విధంగా కృషి చేయాలని, భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.

## బీర్కూర్ మండల వ్యాప్తంగా రెప రెప లాడిన మువ్వన్నెల జెండా

**సూర్య,బీర్కూర్.**

79 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బీర్కూర్ మండల వ్యాప్తముగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఉదయం నుండి విద్యార్థులు, రాజకీయ నాయకులు తిరంగా జండాని చేత పట్టుకుని గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి వాడవాడ న తమ దేశభక్తిని చాటుకొని స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకున్నారు. తాహసిల్దార్ కార్యాలయంలో గౌరవ వందనం స్వీకరించి భుజంగరావు జెండా ఆవిష్కరణ నిర్వహించి జనగణమన గేయాన్ని ఆలపించారు. గురుకుల విద్యార్థులు చేసినటువంటి పరేడ్ చూపరులను ఆకట్టుకుంది. వివిధ కార్యాలయాలలో అధికారులు జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, మండల పరిషత్ అధ్యక్షులు మహబూబ్, మండల విద్యాధికారి వెంకన్న, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఏపీఎం శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



మండల కేంద్రానికి చెందిన ( గోపాల్ పేట్ - మెదక్ ) రూట్ ఫ్రెండ్స్ ఆటో యూనియన్ అధ్యక్షుడు సిద్ధిరములు ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు శుకరువారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు రాములు ఆటో యూనియన్ సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరించారు. జెండా పండుగ పురస్కరించుకొని యూనియన్ సభ్యులు సంబరాలు జరుపుకున్నారు..ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేట్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయల వద్ద, పాఠశాలలవద్ద శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాస్ రావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ప్రభాకర్ చారి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై భార్గవ్ గౌడ్, ఎం ఈవో కార్యాలయం వద్ద మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి , వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో సాయి కిరణ్ లు జాతీయ పథకాలను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెరేడ్ మైదానంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలో కంజారా పాఠశాలకు ప్రథమ బాహుమతి

**సూర్య మోపాల్**



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ కలెక్టర్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో కంజరలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు అద్భుతమైనటువంటి ప్రదర్శన గావించడం జరిగింది. ఈ ప్రదర్శనకు గాను వారికి ప్రథమ బహుమతి లభించడం జరిగింది. ఈ నృత్యంలో దాదాపు 150 మంది విద్యార్థులు జానపద నృత్య రీతిలో రైతు పడే కష్టాలు, రైతన్న యొక్క బాధలను వివరిస్తూ చేసిన ప్రదర్శన అధికారులను మరియు వీక్షకులను ఆకట్టుకోవడం జరిగింది. మ్యూజిక్ మేడం సుజాత గారి ఆధ్వర్యంలో విద్యార్థులందరూ ఈ ప్రదర్శన యొక్క సాధన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి విజయ లలిత మాట్లాడుతూ తమ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నటువంటి తమ ఉపాధ్యాయులను అభినందిస్తూ చక్కని నృత్య ప్రదర్శన చేసినటువంటి విద్యార్థులను ప్రోత్సహిస్తూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఇంతటి అద్భుతమైనటువంటి నృత్య ప్రదర్శన గావించినటువంటి విద్యార్థులను అభినందిస్తూ ఎస్వీపి రూపాని, జెవిపి సునీత పాఠశాల ఉపాధ్యాయ బృందం అందరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య- నవీపేట్**



79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో విద్యార్థులు వీధులలో ర్యాలీ నిర్వహించి జాతీయ గీతాలను ఆలపించారు. తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాగనాథ్, పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గఫర్ తోపాటు ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, రాజకీయ పార్టీల జాతీయ జెండాలను రాజకీయ నాయకులు ఎగరవేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**సూర్య- నవీపేట్**




స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా నాళేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన శివరాణి, నిరోష, తేజస్విని అనే విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నదొడ్డి ప్రవీణ్ శుక్రవారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ మేరకు వరుసగా విద్యార్థులకు 3,333. 2,222. 1,111 రూపాయల వంతున నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో పోటీతత్వం పెంపొందించేందుకే ఈ ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగిందని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు పోటీపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదీప్, మాజీ సర్పంచ్ సరీన్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, విడీసీ సభ్యులు శ్యామ్, శంకర్, వివేకనంద గ్రంథాలయ ఇన్చార్జ్ శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉత్తమ ఏపిఎంగా కిరణ్ కుమార్ కి అవార్డ్

**సూర్య కమ్మర్ పల్లి**



79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా డిఆర్డిఏ ఐకెపి శాఖ తరుపున శుక్రవారం కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన స్వాతంత్ర వేడుకలలో కమ్మర్ పల్లి మండలం నుండి కిరణ్ కుమార్ ఉత్తమ ఏపీఎంగా అవార్డ్ పొందుటకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పిడి, డిఆర్ డిఏ సాయ గౌడ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండల స్థాయి అధికారులకు, ఐకెపి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

## జెండా ఆవిష్కరణలో ఇరువర్గాల మధ్య రసభాస

**సూర్య రెంజల్**



జండా ఆవిష్కరణ విషయంలో ఇరువర్గాల మధ్య రసభాస కొనసాగింది. మండల కేంద్రంలోతెలంగాణ తల్లి విగ్రహం వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ విషయంలో కాంగ్రెస్ మరియు భారాస నాయకుల మధ్య కొద్దిపాటు వాగ్వివాదం చోటుచేసుకుంది. తెరాస సమయంలో తెలంగాణ విగ్రహం వద్ద తెరాస నాయకులు జెండాను ఎగరవేస్తామని, కాంగ్రెస్ నాయకులు జెండా ఎగరవేయవద్దంటూ వాగ్వివాదానికి తెరాస నాయకులు దిగారు. కాంగ్రెస్ నాయకులు అధికార పార్టీలో ఉన్న తమకు జెండా ఆవిష్కరణ చేయవద్దని అనడానికి మీరు ఎవరు అంటూ మాటల యుద్ధం చోటు చేసుకుంది. కొద్దిపాటి సేపు రసభాసగా కొనసాగింది. ఇరు వర్గాలను మధ్య గ్రామస్తులు సముదాయించడంతో అధికార పార్టీకి చెందిన నాయకులు జెండా ఆవిష్కరణ ఆవిష్కరణను చేపట్టారు.

# విధి నిర్వహణలో ఎస్సై నిర్లక్ష్యం...

## - హెడ్ క్వార్టర్ కు అటాచ్ - నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ తిరుపతి

**సూర్య- నవీపేట్**



స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వినయ్ కుమార్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించాడనే ఆరోపణల పై జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పందిం చారు. గురువారం ఉదయం ఎస్సైని హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేస్తూ శుక్రవారం నూతన ఎస్సైగా సిహెచ్ తిరుపతిని నవీపేట్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై ని హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేయడం మండలంలో చర్చాంశనీయంగా మారింది. ప్రధానంగా పోలీస్ స్టేషన్ లో రెండు ప్రభుత్వ వాహనాలు ఉండగా మండలానికి చెందిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధి కారును అక్రమ ఇసుక తరలిస్తున్న వాహనాలను పట్టుకునేందుకు ఎస్సై ఉపయోగిం చాడనే ఆరోపణలు, మండల కేంద్రంలో గత కొన్ని నెలలుగా పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో బాసర మూలమలుపు వద్ద డీ50 కాలువ పరిధి స్థలం లో ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మ, తడగాం కామన్ వద్ద కొమరం భీమ్ విగ్రహం ఏర్పాటు విషయంలో భూమి పూజ నుంచి విగ్రహాలు ఏర్పాటు చేసేంత వరకు స్థానికంగా ఉండి చర్యలు చేపట్టడంలో విఫలమయ్యాడు అనే ఆరోపణలతో పాటు విధులు సక్రమంగా నిర్వహించకుండా ఎక్కువ సమయం ఇంట్లోనే గడుపుతున్నాడనే సమాచారం స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో ఎస్సై ని విధుల నుండి తప్పించి హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేశారు. గత సంవ త్సరం ఆగస్టు 16న విధుల్లో చేరిన ఆయనను గురువారం హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేశారు. రాత్రి సమయంలో ఇసుక, మొరం అక్రమ రవాణా అరికట్టలేకపోవడం, ఎక్కువ సమయం ఇంట్లోనే గడుపుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## కల్లెడలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య మాక్లూర్**



ఆలూరు మండలం కల్లెడ గ్రామంలో శుక్రవారం 79వ,స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలో గల కూడలి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు దేగ పోశెట్టి,ఆలూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిరికొండ మహేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలగిరి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ బండారి రమేష్,కాంగ్రెస్ నాయకులు కృష్ణ,శ్రీను,రవి,హబీబ్,నర్సారెడ్డి, యువన్, నర్సింగ్, శివ,అరవింద్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మోపాల్ మండలంలో ఘనంగా స్వతంత్ర వేడుకలు

**సూర్య మోపాల్**



నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలో స్వతంత్ర దినోత్సవ వేడు కలు ఘనంగా జరిగాయి మోపాల్ మండల కేంద్రంలో జెండా ఎగుర వేశారు. అన్ని గ్రామాల్లో ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా సంస్థల నిర్వహకులు జాతీయ జెండను ఎగురవేశారు. జాతీయ గీతాన్ని ఆలపించారు.వేడుకల్లో భాగంగా వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు నిర్వహించారు.

## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్గల్ మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడు కలు ఘనంగా జరిగాయి. అధికా రులు, నాయకులు, గ్రామస్తులు యువకులు ఎంతో ఉత్సాహంగా పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దశరథ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై అరుణ్ కుమార్ ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ లక్ష్మీకాంత్ రెడ్డి వివిధ పాఠశాలల్లో ప్రధాన ఉపాధ్యాయులు గ్రామ పంచాయతీ, ఐ కే పి, ప్రభుత్వ ఆసుపత్రి, వ్యవసాయ సహకార సంఘం, రైతు వేదిక తదితర కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వాన చినుకులు పడుతున్న అందరు ఎంతో ఉత్సాహంతో వేడుకల్లో పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు పొందిన ఎల్లారెడ్డి డాక్టర్ సూపర్డెంట్ రవీంద్ర మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్ చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి ఇండిపెండెన్స్ డే సందర్భంగా శుక్రవారం కామారెడ్డి జిల్లాలోనీ ఇందిరాగాంధీ స్టేడియం లో కలెక్టర్ ఆశిష్ సన్వాన్ చేతుల మీదుగా ఎల్లారెడ్డి తహసిల్దార్ ప్రేమ్ కుమార్ ఎల్లారెడ్డి సూపర్డెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్ అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలోనీ ఎల్డిసి డి లక్ష్మణ్‌కు, నాగిరెడ్డిపేట్ విద్యుత్ లైన్మెన్ దివిటి సురేందర్ తదితరులకు వారు చేస్తున్న సేవలను గుర్తించి ప్రశంస పత్రాలు అందజేశారు అనంతరం వారిని అభినందించారు.

## టి షాపుపై పోలీసుల దాడి...

**- అక్రమ మద్యం పట్టివేత**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



అక్రమంగా మద్యాన్ని నిలువ చేసుకొని విక్రయిస్తున్న ఓ టీ షాపుపై శుక్రవారం రాత్రి స్థానిక పోలీసులు దాడి చేసి మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది.స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ కథనం ప్రకారం మండలంలోని బంజారా తాండకు చెందిన పోతుల అనిల్ టి షాపులో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు తెలిపారు. శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో టి షాపు పై దాడి చేసి అక్రమంగా నిలువ చేసి ఉంచిన 6 బీర్లను,6 క్వార్టర్ బాటిళ్లు ,90 ఎం ఎల్ ల 2 బాటిళ్లను స్వాధీనం చేసుకొని టి షాపు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.గ్రామాలలో ఎవరైనా అక్రమంగా బెల్ట్ దుకాణాలు ఏర్పాటు చేసి మద్యాన్ని విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకోంటామని ఎస్సై తెలిపారు.

## పోచారం ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**సూర్య,నాగిరెడ్డి పేట్**

పోచారం ప్రాజెక్టును ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శుక్రవారం సందర్శించారు.ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నీటితో నిండింది. దీంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఎమ్మెల్యే మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు లోని నీటిని పరిశీలించారు.ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండినందున ప్రస్తుత ఖరీఫ్ పంటలతో పాటు, రబీ పంటలు సాగు కానున్నాయని, ఆయకట్టు రైతులకు నీటి కొరత లేకుండా అయిందని ఆయన తెలిపారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, సొసైటీ అధ్యక్షుడు గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాంచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహారెడ్డి ,షాహెద్ , పర్వత్ రావు , మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అవార్డు అందుకున్న అబ్దుల్ రజాక్

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ అబ్దుల్ రజాక్‌కు జిల్లా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కామారెడ్డి జిల్లాకలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ అశీష్ సంగ్వాన్, రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి, ఎస్పీరాజేష్ చంద్ర చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ, జిల్లా ఉత్తమ సేవా పురస్కారం పొందడంఎంతో గౌరవంగా భావిస్తున్నా నన్నారు. అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులోనూ అంకిత భావంతో పనిచేస్తానన్నారు.పురస్కారాన్ని తన ప్రాణసమాను డైన అన్న దివంగత సయ్యద్ నసీబ్‌కు అంకితం చేస్తున్నానని తెలిపారు. తనప్రగతికి సహకరించినకామారెడ్డి జిల్లాఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం,కళాశాల ప్రిన్సిపల్ అసద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సామ్రాజ్యవాదుల సంకెళ్లను తొలగించుకొని, భారత జాతి విముక్తి పొందిన చారిత్రకమైనటువంటి రోజు, 78 సంవత్సరాలు పూర్తి చేసుకుని 79 వ సంవత్సరంలో అడుగుపెడుతూ, ఎందరో త్యాగదనులను స్మరించుకుంటూ, నివాళులు అర్పించారు. భారతీయులకు పుట్టినందుకు గర్విస్తూ, మెరుగైన సమాజంలో సమాజాన్ని నిర్మిద్దాం. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడు అమ్రాది శేఖర్ జెండాను ఎగరవేశారు. ఆయా కుల సంఘాల భవనాల వద్ద జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## "బెస్ట్ కమెండేషన్"అవార్డ్ అందుకున్న మాక్లూర్ ఎస్ఐ

**సూర్య మాక్లూర్**



79వ,స్వాతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని మాక్లూర్ ఎస్ఐ ముష్కం రాజశేఖర్ "బెస్ట్ కమెండేషన్"అవార్డ్ అందుకున్నారు.పోలీస్ పరేడ్ మైదానంలో నిజామాబాద్ సీపీ పోతరాజ్ సాయిచైతన్య బెస్ట్ కమెండేషన్ అవార్డ్ ను అందజేశారు.విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినదుకు, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పర్యవేక్షణలో ఉత్తమ ప్రతిభను కనబరిచినందున "బెస్ట్ కమెండేషన్" అవార్డ్ అందు కున్నారు.ఈ సందర్భంగా పలువురు ఎస్ఐ రాజశేఖర్ ను అభినందించారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యదర్శికి ఎమ్మెల్యే ప్రశంస పత్రం అందజేత

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని ఎల్లారం గ్రామపంచాయతీ కార్యదర్శి యాసుబ్ కు ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందజేశారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి యాసుబ్ ఎల్లారం గ్రామానికి చేస్తున్న సేవలను అభినందిస్తూ ఆయనకు ప్రశంస పత్రం అందజేశారు.ఎమ్మెల్యే తో లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్,ఎల్లారెడ్డి ఏఎంసి చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.